# ఆదికాండము 7 వ అధ్యాయము

## దేవుని ఆజ్ఞానుసారము నోవహు ఓడలో ప్రవేశించుట

1 యెహోవా- ఈతరమువారిలో నీవే నాయెదుట నీతిమంతుడవై యుండుట చూచితిని గనుక నీవును నీ యింటివారును ఓడలో
ప్రవేశించుడి. 2పవిత్ర జంతువులలో ప్రతి జాతి పోతులు ఏడును పెంటులు ఏడును, పవిత్రములు కాని జంతువులలో ప్రతి జాతి
పోతును పెంటియు రెండును. 3 ఆకాశ పక్షులలో ప్రతి జాతి మగవి యేడును ఆడువి యేడును, నీవు భూమి అంతటిమీద సంతతిని
జీవముతో కాపాడునట్లు నీయొద్ద ఉంచుకొనుము;4ఎందుకనగా ఇంకను ఏడుదినములకు నేను నలుబది పగళ్లును నలుబది రాత్రులును
భూమిమీద వర్షము కురిపించి, నేను చేసిన సమస్త జీవరాసులను భూమిమీద ఉండకుండ తుడిచి వేయుదునని నోవాహుతో చెప్పెను.
5తనకు యెహోవా ఆజ్ఞాపించిన ప్రకారము నోవహు యావత్తు చేసెను. 6ఆ జలప్రవాహము భూమిమీదికి వచ్చినప్పుడు నోవహు ఆరు
వందల యేండ్లవాడు. 7 అప్పుడు నోవహును అతనితో కూడ అతని కుమారులును అతని భార్యయు అతని కోడండ్రును ఆ ప్రవాహ
జలములను తప్పించు కొనుటకై ఆ ఓడలో ప్రవేశించిరి. 8దేవుడు నోవహునకు ఆజ్ఞాపించిన ప్రకారము పవిత్ర జంతువులలోను అపవిత్ర
జంతువులలోను, 9 పక్షులలోను నేలను ప్రాకు వాటన్నిటిలోను, మగది ఆడుది జతజతలుగా ఓడలోనున్న నోవహు నొద్దకు చేరెను.
10 ఏడు దినములైన తరువాత ఆ ప్రవాహ జలములు భూమిమీదికి వచ్చెను. 11 నోవహు వయసుయొక్క ఆరువందల సంవత్సరము
రెండవ నెల పదియేడవ దినమున మహాగాధజలముల ఊటలన్నియు ఆ దినమందే విడబడెను, ఆకాశపు తూములు విప్పబడెను.
12 నలుబది పగళ్లును నలుబది రాత్రులుప్రచండ వర్షము భూమిమీద కురిసెను.

**Cpter 7;** ***Noah, his family and the living creatures, enter the ark, and the flood begins.;***7:1 And the LORD said unto Noah, Come thou and all thy house into the ark; for thee have I seen righteous before me in this generation. 7:2 Of every clean beast thou shalt take to thee by sevens, the male and his female: and of beasts that *are* not clean by two, the male and his female. 7:3 Of fowls also of the air by sevens, the male and the female; to keep seed alive upon the face of all the earth. 7:4 For yet seven days, and I will cause it to rain upon the earth forty days and forty nights; and every living substance that I have made will I destroy from off the face of the earth. 7:5 And Noah did according unto all that the LORD commanded him. 7:6 And Noah *was* six hundred years old when the flood of waters was upon the earth. 7:7 And Noah went in, and his sons, and his wife, and his sons' wives with him, into the ark, because of the waters of the flood. 7:8 Of clean beasts, and of beasts that *are* not clean, and of fowls, and of every thing that creepeth upon the earth, 7:9 There went in two and two unto Noah into the ark, the male and the female, as God had commanded Noah. 7:10 And it came to pass after seven days, that the waters of the flood were upon the earth. 7:11 In the six hundredth year of Noah's life, in the second month, the seventeenth day of the month, the same day were all the fountains of the great deep broken up, and the windows of heaven were opened. 7:12 And the rain was upon the earth forty days and forty nights.

## ఓడలో మూయబడుట

13 ఆ దినమందే నోవహును నోవహు కుమారులగు షేమును హామును యాపెతును నోవహు భార్యయు వారితోకూడ అతని
ముగ్గురు కోడండ్రును ఆ ఓడలో ప్రవేశించిరి. 14 వీరే కాదు; ఆయా జాతుల ప్రకారము ప్రతి మృగమును, ఆయా జాతుల ప్రకారము
ప్రతి పశువును, ఆయా జాతుల ప్రకారము నేలమీద ప్రాకు ప్రతి పురుగును, ఆయా జాతుల ప్రకారము ప్రతి పక్షియు, నానావిధములైన
రెక్కలుగల ప్రతి పిట్టయు ప్రవేశించెను. 15జీవాత్మగల సమస్త శరీరులలో రెండేసి రెండేసి ఓడలో నున్న నోవహు నొద్ద ప్రవేశించెను.
16 ప్రవేశించినవన్నియు దేవుడు అతని కాజ్ఞాపించిన ప్రకారము సమస్త శరీరులలో మగదియు ఆడుదియు ప్రవేశించెను; అప్పుడు
యెహోవా ఓడలో అతని మూసివేసెను.

***Noah shut in the ark.*** 7:13 In the selfsame day entered Noah, and Shem, and Ham, and Japheth, the sons of Noah, and Noah's wife, and the three wives of his sons with them, into the ark; 7:14 They, and every beast after his kind, and all the cattle after their kind, and every creeping thing that creepeth upon the earth after his kind, and every fowl after his kind, every bird of every sort. 7:15 And they went in unto Noah into the ark, two and two of all flesh, wherein *is* the breath of life. 7:16 And they that went in, went in male and female of all flesh, as God had commanded him: and the LORD shut him in.

## నలువది దినముల ప్రచండ జలప్రళయం

17ఆ జలప్రవాహము నలుబది దినములు భూమిమీద నుండగా, జలములు విస్తరించి ఓడను తేలచేసినందున అది భూమి మీద
నుండి పైకి లేచెను. 18జలములు భూమిమీద ప్రచండముగా ప్రబలి మిక్కిలి విస్తరించినప్పుడు ఓడ నీళ్లమీద నడిచెను. 19 ఆ ప్రచండ

జలములు భూమిమీద అత్యధికముగా ప్రబలినందున ఆకాశమంతటి క్రిందనున్న గొప్ప పర్వతములన్నియు మునిగిపోయెను. 20పదిహేను మూరల యెత్తున నీళ్లు ప్రచండముగా ప్రబలెను గనుక పర్వతములును మునిగిపోయెను.

***The increase of the flood for forty days.*** 7:17 And the flood was forty days upon the earth; and the waters increased, and bare up the ark, and it was lift up above the earth. 7:18 And the waters prevailed, and were increased greatly upon the earth; and the ark went upon the face of the waters. 7:19 And the waters prevailed exceedingly upon the earth; and all the high hills, that *were* under the whole heaven, were covered. 7:20 Fifteen cubits upward did the waters prevail; and the mountains were covered.

## సమస్త జీవరాసులును భూమిమీద ఉండకుండ తుడిచివేయబడెను.

21అప్పుడు పక్షులేమి పశువులేమి మృగములేమి భూమిమీద ప్రాకు పురుగులేమి భూమిమీద సంచరించు సమస్త శరీరులేమి
సమస్త నరులేమి చచ్చిపోయిరి. 22పొడి నేలమీదనున్నవాటన్నిటిలోను నాసికా రంధ్రములలో జీవాత్మ సంబంధమైన ఊపిరిగలవన్నియు
చనిపోయెను. 23నరులతోకూడా పశువులును పురుగులును ఆకాశపక్షులును నేలమీదనున్న జీవరాసులన్నియు తుడిచివేయబడెను. అవి
భూమిమీద నుండకుండ తుడిచివేయబడెను. నోవహును అతనితోకూడ ఆ ఓడలో నున్నవియు మాత్రము మిగిలియుండెను. 24నూట
ఏబది దినముల వరకు నీళ్లు భూమిమీద ప్రచండముగా ప్రబలెను.

***All flesh is destroyed by the flood.*** 7:21 And all flesh died that moved upon the earth, both of fowl, and of cattle, and of beast, and of every creeping thing that creepeth upon the earth, and every man: 7:22 All in whose nostrils *was* the breath of life, of all that *was* in the dry *land,* died. 7:23 And every living substance was destroyed which was upon the face of the ground, both man, and cattle, and the creeping things, and the fowl of the heaven; and they were destroyed from the earth: and Noah only remained *alive,* and they that *were* with him in the ark. 7:24 And the waters prevailed upon the earth an hundred and fifty days.